యువకులు ఆటల్లో రాణించాలి

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, ఫిబ్రవరి 18 : యువకులు ఆటల్లో రాణించాలని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బోథ్‌లోని లాల్‌పిన్ మైదానంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కప్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ, ఆటలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. టోర్నీలో గెలిపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండో బహుమతిగా రూ.15 వేలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సురేందర్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రైతు సంఘం మండలాధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, ఇఫ్తేకర్, బాబుసింగ్, రవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రఘునాథ్ రావ్

బేల, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ రఘునాథ్ రావ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెండ్లి కానుకగా రూ.లక్షా116 అందిస్తుందన్నారు. అందులో భాగంగానే మండలంలోని 53 లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీ వామన్, ఎంపీవో మహేశ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మీ సేవా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోండి

తహసీల్దార్‌కు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న ప్రజలు

పెంబి, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని మీ సేవా నిర్వాహకుడు ప్రభుత్వ రుసుం కంటే అదనంగా డబ్బులు వసులు చేస్తున్నాడని, మీ సేవా కేంద్రం నిత్యం మూసి ఉంచుతున్నాడని మందపల్లి గ్రామానికి చెందిన పలువురు తహసీల్దార్‌కు మంగళవారం ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తరచూ మీ సేవా కేంద్రం మూసి ఉంటుందని మరణ, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డుల దరఖాస్తుల కోసం రోజుల కొద్ది మీ సేవా చుట్టూ తిరగాల్సి వస్తోందని వాపోయారు. ప్రభుత్వ రుసుం కంటే అదనంగా రూ.50 నుంచి 100 తీసుకుంటున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఒక్కటే మీ సేవా కేంద్రం ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మండల కేంద్రంలో మరొకటి, మందపల్లి గ్రామంలో మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ప్రజలు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని వెలికితీయాలి

సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ సురేందర్ రావ్

తాంసి, ఫిబ్రవరి 18 :విద్యార్థి దశ నుంచి తమ విజ్ఞానాన్ని వెలికి తీస్తూ మరింతగా భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని ఆదిలాబాద్ అదనపు ఎస్పీ సురేందర్ రావ్ అన్నారు. మంగళవారం మండలంలోని కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్, పాఠశాల ఆన్యువల్ డేకు అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్ఐ రాధిక, సైబర్ సెక్యూరిటీ టీమ్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు విలాస్ గౌడ్, కిష్టన్న, తొగరి సురేందర్, శ్రీనివాస్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తా

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 18: పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఎమ్మెల్సీ నియోజకవర్గ నిరుద్యోగుల, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని స్వతంత్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతోపాటు పట్టభద్రులతో ఆయన ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. తనకు గన్‌మెన్ కూడా అవసరం లేదని మీలో ఒకడిగా ఉంటూ నిరుద్యోగుల, ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై గళం విప్పుతానన్నారు. తనను ఎమ్మెల్సీగా భారీ మెజారిటితో గెలిపించాలన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 18: నిరుద్యోగ యువత ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖాధికారి రాజలింగు అన్నారు. మంగళవారం బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ కోర్సు ల్లో నాలుగు నెలల ఫౌండేషన్ ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఉచిత శిక్షణాలను సద్వినియోగం చేసుకుంటు పోటీ పరీక్షల్లో విజయం సా ధించి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఇక్కడ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

దస్తురాబాద్,ఫిబ్రవరి 18: అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భాంగా తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్‌తో కలిసి ఎస్ఐ శంకర్ గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. అక్రమ ఇసుక తరలింపు, రానున్న స్థానిక ఎన్నికల నిర్వహణపై, భూ సమస్యలు, తదితర వాటిపై చర్చించారు.

పడకేసిన పారిశుధ్యం

- గ్రామాల్లో ప్రత్యేకాధికారుల నిర్లక్ష్యం
- ఇబ్బంది పడుతున్న పల్లె ప్రజలు

గాదిగూడ మండలం చిత్తగూడ గ్రామంలోని డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగు

నార్నూర్, ఫిబ్రవరి 18 : పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసింది. దీంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించింది. వారు గ్రామాల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందంటున్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గాదిగూడ, నార్నూర్ మండలంలోని 48 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. జనావాల మధ్య పిచ్చిమొక్కలు, పెంటకుప్పలు, చెత్తాచెదారంతో పాటు డ్రైనేజీల చుట్టూ పిచ్చిమొక్కలు, మురుగు పెరిగిపోయిందంటున్నారు. దోమల వృద్ధితోపాటు, దుర్వాసనను తట్టుకోలేక రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ప్రత్యేకాధికారితోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాల సంక్షేమ సంఘ సభ్యులు

ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేస్తున్న మాల సంక్షేమ సంఘ సభ్యులు

నేరడిగొండ, ఫిబ్రవరి 18 : జిల్లా మాల సంక్షేమ సంఘం సభ్యులు నేరడిగొండలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సవరణలలో జరిగిన తప్పులను సరిదిద్దాల్సిందిగా కోరారు. దీనిపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీలో చర్చించాలని వారు కోరగా, తప్పకుండా ప్రస్తావనకు తీసుకొస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్, గౌర వాధ్యక్షుడు మేకల మల్లన్న, వ్యవస్థాపకుడు బేర దేవన్న, మాల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు నక్క మహేందర్, ఉపాధ్యక్షుడు నారాయణ స్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

జైనథ్, ఫిబ్రవరి 18 : నూతనంగా ఏర్పడిన భోరజ్ మండల తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డిని మంగళవారం జిల్లా సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులను మాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో భోరజ్ గ్రామ పెద్దలు కావటి మహేందర్ యాదవ్, భగవాన్ రెడ్డి, జీ అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, దినేశ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితులకు జైలు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 : రోడ్డు ప్రమాదం కేసులో నిందితులకు ఆరునెలల జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ సుమలత తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, 2016 నవంబర్ 11న మండలంలోని వడ్యాల్ గ్రామ శివారులోని సరస్వతీ కెనాల్‌వద్ద జరిగిన ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న ఆటోలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వడ్యాల్ గ్రామానికి చెందిన బొచ్చు రాజవ్వ, లక్ష్మణచాంద గ్రామానికి చెందిన నిమ్మల గోదావరికి తీవ్రగాయాలయ్యా యి. దీంతో ఆటోల డ్రైవర్లు షేక్ ఇమ్రా న్, షేక్ సోఫీలపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో మంగళవారం ప్రథమశ్రేణి న్యాయమూర్తి అజయ్‌కుమార్ ఇద్దరు ఆటో డ్రైవర్లకు ఆరునెలల జైలు శిక్షతోపాటు జరిమాన విధించారని ఎస్ఐ తెలిపారు.

మద్యానికి బానిసై ముగ్గురి ఆత్మహత్య

భీంపూర్/తాంసి/దిలావర్‌పూర్, ఫిబ్రవరి18: మద్యానికి బానిసై ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. భీంపూర్ మండలం పిప్పల్‌కోటికి చెందిన వ్యవసాయ కూలీ గడ్డం పొచ్చన్న (37), మండలంలోని బండ ల్ నాగపూర్‌లో ముష్టి చంద్రకాంత్ (30), దిలావర్‌పూర్ మండలంలోని మాడెగాం అనుబంద గ్రామమైన కదిలి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ జగదేకర్ గంగాధర్ (56) వేర్వేరుగా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

వైన్స్ షాప్‌లో చోరీ

నార్నూర్, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని శ్రీనివాస్ వైన్స్ షాప్‌లో సోమవారం రాత్రి చోరీ జరిగిందని నార్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రహీం పాషా అన్నారు. మంగళవారం శ్రీనివాస్ వైన్స్‌ను పరిశీలించారు. దొంగతం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మద్యంతోపాటు నగదు రూ.97,240 వరకు దొంగలు తీసుకెళ్లినట్లు తెలిపారు. వైన్స్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్...

ఎదులాపురం, ఫిబ్రవరి 18 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మావల పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం మావల పోలీస్ స్టేషన్ పరిధిలో నుంచి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని రూరల్ సీఐ కె.ఫణీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట మావల ఎస్సైలు విష్ణువర్ధన్, గౌతమ్ పవర్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ హామీలు నెరవేర్చాలి

- తహసీల్దార్‌కు రైతుల వినతి

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతులు నాయకులు

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 18 : దిలావర్‌పూర్ గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మించ తలపెట్టిన ఇథనాల పరిశ్రమ వ్యతిరేక పోరాటంలో భాగంగా గతంలో రైతులకిచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ మంగళవారం దిలావర్‌పూర్ తహసీల్దార్ స్వాతికి ఇథనాల పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. మూడు నెలల క్రితం ఇథనాల పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడిన రైతులపై పెట్టిన కేసులు, ఇథనాల పరిశ్రమ తరలించేందుకు ప్రభుత్వ నుంచి రద్దుచేసినట్లు అధికారిక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ అరుణరాణి తెలిపారు. ఇక్కడ దిలావర్‌పూర్ ఇథనాల పరిశ్రమ వ్యతిరేకపోరాట సమితి సభ్యులు, రైతులున్నారు.

ఇసుక డంప్ పట్టివేత

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 18 : మండలంలోని మునిపెల్లి గ్రామంలో మంగళవారం అక్రమంగా నిల్వ ఉంచిన మూడు ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు తహసీల్దార్ జానకి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, మునిపెల్లి గ్రామంలో అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో ఆర్ఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో మూడు ఇసుక కుప్పలు లభించినట్లు తెలిపారు.

కేవీలో కాంట్రాక్టు పోస్టులకు 27న ఇంటర్వ్యూ

ఎదులాపురం, ఫిబ్రవరి18: ఆదిలాబాద్ కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో టీజీటీ (హిందీ, ఇంగ్లిష్, సంస్కృతం, సోషల్, సైన్స్, గణితం) పీఆర్టీ కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, స్పోర్ట్స్ కోచ్, కౌన్సిలర్, స్టాఫ్ నర్సు, స్పెషల్ ఎడ్యుకేటర్, సంగీతం, డ్యాన్స్ టీచర్, రీజినల్ లాంగ్వేజ్ (తెలుగు) టీచర్ పోస్టులకు 2025-26 అకడమిక్ సంవత్సరం కోసం పనిచేయడానికి ఆసక్తిగల అర్హులు ఈ నెల 27న కేవీలో నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపల్ ఏ అశోక్ ఒక ప్రకటనలో కోరారు. వివరాలకు కేవీ వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

ఎదులాపురం, ఫిబ్రవరి 18: విద్యార్థులు భౌతిక శాస్త్రంపై పట్టుసాధించాలనే ఉద్దేశ్యంతో ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. మంగళవారం డైట్ కళాశాలలో రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈనెల 11న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 54 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఇందులో ముగ్గురు రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, భౌతిక శాస్త్రంపై విద్యార్థులు అవగాహన పెంచుకునేలా ఈ పోటీ పరీక్షను చేపట్టామన్నారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

ముథోల్, ఫిబ్రవరి, 18 : మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మంగళవారం ప్రజాట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. విద్యార్థులు ఒత్తిడిని జయించి లక్ష్యాన్ని సాధించాలని ఆయన సూచించారు. ఇక్కడ ట్రస్ట్ సభ్యులున్నారు.

ఉట్నూర్‌లో 163 సెక్షన్ అమలు

ఉట్నూర్, ఫిబ్రవరి 18 : కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉట్నూర్ మండలంలో బీఎన్ఎస్ఎస్ కొత్త చట్టం ప్రకారం 163 సెక్షన్ అమలులో ఉంటుందని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ఉన్నందున ఈ సెక్షన్ అమలవుతుందన్నారు. కావున మండలంలోని ప్రజలు గమనించాలని కోరారు. అలాగే శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు చొరవ చూపాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని కోరారు.

యాపల్‌గూడలో భజన పోటీలు

భీంపూర్, ఫిబ్రవరి18: ఆదిలాబాద్ మండలం యాపల్‌గూడలో బుధవారం సాయంత్రం నుంచి తెలుగు భజన పోటీలు ప్రారంభమవుతాయని గ్రామస్తులు తెలియజేశారు. పోటీల్లో నగదు బహుమతులను దాత సామాజిక కార్యకర్త ఉమ్మెం గణేశ్ అందజేస్తున్నారు. మొదటి బహుమతి రూ. 20 వేలు , రెండో బహుమతి రూ.11 వేలు, మూడో బహుమతి రూ.7 వేలు, నాలుగో బహుమతి రూ.4 వేలు, ఐదో బహుమతి రూ.3వేలు ఇవ్వనున్నారు. కాగా పాల్గొనే బృందాలు 7013439803 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

గన్నీ సంచులు దింపుతున్న కూలీలు

మార్కెట్‌లో తెచ్చిన కందులు చూపిస్తున్న రైతు

కంది కొనుగోలులో జాప్యమెందుకు?

- బేల సొసైటీని ప్రశ్నిస్తున్న రైతులు

బేల, ఫిబ్రవరి 18: గన్నీ బ్యాగులు, కూలీలున్నా, సొసైటీ అధికారులు కంది కొనుగోలుకు జాప్యమెందుకు చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో నాలుగు రోజులనుంచి కూలీలు అక్కడే బస చేస్తూ వరంగల్ నుంచి వచ్చిన గన్నీ బ్యాగులను బేల సొసైటీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా గన్నీ బ్యాగులను కూలీలు సొసైటీకి తీసుకువచ్చారు. బేల మార్కెట్, సొసైటీ అధికారులు సోమవారం నుంచి కందులు కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు తమ కందిపంటతో వచ్చి బస చేస్తున్నారు. తీరా మార్కెట్, సొసైటీ వారు రోజుకొకతీరు చెప్పడంతో రైతులు తీసుకువచ్చిన కందులను ప్రైవేటు దళారులకు తక్కువ ధరకు అమ్ముకోక తప్పడం లేదు. ఈ విషయంలో సంబంధిత మార్కెట్ డీఎంను సంప్రదించగా కంది కొనుగోళ్లు చేపట్టాలని ఇదివరకే సొసైటీ వారికి చెప్పామన్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదనేది తెలుసుకుంటామన్నారు. ఇదిలాఉంటే సొసైటీ సీఈవో మాత్రం, ఉన్నతాధికారుల నుంచి తమకు కూలీల విషయంలో ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో కొనుగోళ్లు చేపట్టటం లేదని సమాధానం ఇచ్చారు. కాగా ఈ మొత్తం వ్యవహారంలో సొసైటీ, మార్కెట్ అధికారులు ప్రైవేటు దళారులతో మిలాఖత్ అయి ఇలా జాప్యం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలి

- ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్

ఎదులాపురం : కార్మికులతో కలిసి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్టీసీ ఆర్ఎం, డీఎం

ఎదులాపురం, ఫిబ్రవరి 18 : ఆర్టీసీని లాభాలవైపు తీసుకెళ్లడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్ అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి మంగళవారం ఆర్టీసీ కార్మికులకు నైపుణ్య శిక్షణ అందజేస్తున్నామని వెల్లడించారు. డీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో కార్మికులకు ప్రమాద రహిత డ్రైవింగ్, ప్రయాణికులతో వ్యవహరించే తీరును ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. అనంతరం సంస్థ పరిరక్షణకు పాటుపడుతామని కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్ఎం సోలోమన్ మాట్లాడుతూ, ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా ఉండాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్, డీఎం కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగీ అంకితభావంతో పనిచేయాలి

భైంసా, ఫిబ్రవరి, 18 : ప్రతి ఉద్యోగీ అంకిత భావంతో పనిచేయాలని డిపో మేనేజర్ హరిప్రసాద్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉద్యోగులతో ఆర్టీసీపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులకు అనుకూలమైన సేవలందించాలని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మనం మారాలన్నారు. సమావేశంలో ఆర్టీసీ మేనేజర్ శ్రీలత, ఉద్యోగులు, తదితరులున్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ అభినందనీయం

ఎదులాపురం, ఫిబ్రవరి 18 : టీబీ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యం కోసం పోషకాహారం అందించే కార్యక్రమంలో భాగంగా ఫుడ్ బాస్కెట్ కిట్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఫుట్ బాస్కెట్ కిట్లను అందించేందుకు ముందుకు వచ్చిన గ్లాండ్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్‌తో కలిసి మంగళవారం కలెక్టర్‌ను కలిశారు. ఇక్కడ డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ స్నేహ శుక్ల, డీటీసీవో డాక్టర్ సుమలత ఉన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో 23మందికి జరిమానా

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి18 : డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 23 మంది వాహనదారులకు ఉట్నూర్ కోర్టులో జడ్జి వేయి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ఐ సునీల్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించేటప్పుడు పట్టుబడిన 23మంది వాహనదారులకు ఉట్నూర్ కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు. ఉట్నూర్ కోర్టు జడ్జి 23మందికి వేయి రుపాయల చొప్పున రూ.23వేల జరిమానా విధించారు.

విధులకు ఆటకం కలిగించిన మహిళ పై కేసు

బోథ్, ఫిబ్రవరి 18 : మండలంలోని మర్లపెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో విధులకు ఆటంకం కలిగించిన మహిళ అడిగాం హంసాబాయిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి, మర్లపెల్లిపల్లె దవాఖానలో 2వ ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగిని టీ సునంద హంసాబాయి మద్యం మత్తులో అకారణంగా చెయ్యి చేసుకున్నట్లు పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

యువతిని మోసం చేసిన యువకుడిపై..

బోథ్, ఫిబ్రవరి 18 : మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన యువతి చౌహాన్ నందిని ప్రేమ పేరుతో మోసం చేసిన జాదవ్ నవీన్‌పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఏడాది కాలంగా జాదవ్ నవీన్ తనను ప్రేమిస్తున్నానని చెప్పి శారీరకంగా సంబంధం పెట్టుకున్నాడని పేర్కొన్నారు. పెండ్లి చేసుకోమని ఒత్తిడి చేయడంతో మాట మార్చి మోసం చేశాడని బాధితురాలు పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం

ఎదులాపురం, ఫిబ్రవరి 18: ఆదిలాబాద్ మున్సిపాలిటీ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గిమల్ల స్వామి డిమాండ్ చేశారు. ఈనెల 20న మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యలను విన్నవిస్తామన్నారు.

విద్యార్థులకు ఉపకరణాల ద్వారా బోధించాలి

సోన్, ఫిబ్రవరి 18 : విద్యార్థులకు ఉపకరణాల ద్వారా బోధించాలని జిల్లా విలీన విద్యా సమన్వయకర్త ఎన్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని విలీన విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను అందరిని సర్వేలో గుర్తించాలని, వివరాలను పక్కగా నమోదు చేసుకోవాలని అందిసూచించారు. అనంతరం కేంద్రంలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఇక్కడ విద్యా వనరుల ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ఉన్నారు.

కుక్కల దాడిలో గేదె మృతి

ఖానాపూర్, ఫిబ్రవరి 18 : ఖానాపూర్ పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో కుక్కల